ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 329 | పేజీలు: 6 | వెల: రూ.3/- | సోమవారం 9 మార్చి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## ప్రజాభవన్‌లో ఘనంగా
# మహిళా దినోత్సవ వేడుకలు

**అమ్మాయిలకు ఈవీ స్కూటీలు**

**సీఎం రేవంత్ రెడ్డి**

**ప్రజాభవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

**హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు**




**హైదరాబాద్, మార్చి 8 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రెడ్, ఆరెంజ్ కేటగిరి పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు పంపిస్తామని చెప్పారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు, ఈ సందర్భంగా మహిళా జర్నలిస్టులకు సన్మానం చేశారు.

మహిళలు యజమానులుగా ఉన్నారు : మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. దేశంలోని ఏ పదవైనా మహిళలకు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, ఉక్కు మహిళ సంకల్పంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, మహిళలకు సరైన గుర్తింపు ఇవ్వాలని ప్రజాప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఎక్కడ అవకాశం ఉన్నా, ఉన్నత పదవుల్లో మహిళలను నియమిస్తున్నామని, హైదరాబాద్ కలెక్టర్‌గా మహిళ బాధ్యత వహిస్తున్నారని, ఎస్ఐబీ అధిపతిగా మహిళను పెట్టామని, వెయ్యి బస్సులకు మహిళలు యజమానులుగా ఉన్నారని గుర్తు చేశారు. వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే వారిగా స్వయం సహాయక బృందాలను తయారు చేశామని, తెలంగాణ మహిళలు తయారు చేస్తున్న వస్తువులను అమెజాన్‌లో పెట్టి ప్రపంచానికి అందిస్తున్నామని వివరించారు. కష్టపడే వారికి గుర్తింపు ఉండదు : మహిళ ఆర్థిక శక్తి పెరిగినప్పుడే ఆ దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్న సీఎం, దేశంలో మహిళ శ్రమకు గుర్తింపు లేదని అన్నారు. దేశంలో కుల, జెండర్ వివక్ష ఉందని, అమెరికాలో కూడా వివక్ష ఉందని కానీ అక్కడ కష్టానికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఇక్కడ మాత్రం కష్టపడే వారికి గుర్తింపు ఉండదని, మహిళల ఆర్థిక శక్తిని పెంచాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పెంచే ప్రణాళికలను తయారు చేశామని పేర్కొన్నారు.

ఈవీ వాహనాలు కొనుక్కుంటే జీరో ట్యాక్స్ : ఈ క్రమంలోనే హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ నగరంగా మార్చాలని రేవంత్ రెడ్డి తెలిపారు. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారని కొనియాడారు. రెడ్, ఆరెంజ్ కేటగిరి పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు పంపిస్తామని, హైదరాబాద్‌లోని డీజిల్ బస్సులను 2026 డిసెంబర్‌లోపు జిల్లాలకు తరలిస్తామని, హైదరాబాద్‌లో 100 శాతం ఈవీ బస్సులను తెస్తున్నామని అన్నారు. డిసెంబర్ 9లోపు డీజిల్ బస్సులు హైదరాబాద్‌లో ఉండవని, హైదరాబాద్‌లో ఏసీ ఈవీ బస్సులు తెస్తామని తెలిపారు. ఈవీ వాహనాలు కొనుక్కుంటే జీరో ట్యాక్స్ అని, కళాశాలకు వెళ్లే అమ్మాయిలకు ఈవీ స్కూటీలను ఇవ్వాలనుకుంటున్నామని వెల్లడించారు.

మూసీ ప్రక్షాళన వద్దంటున్నారా? : హైదరాబాద్‌లో కాలుష్యం, దోమలు ఎక్కువగా ఉన్నాయంటున్నారని, మూసీని ప్రక్షాళన చేస్తామంటే ..మిగతా 2లో



# తెలంగాణ పోలీస్ రిట్రీట్-2026

**ప్రారంభించిన రాష్ట్ర మంత్రి డి .శ్రీధర్ బాబు**

**పాల్గొన్న మాజీ డిజిపిలు, డిజిపి బి.శివధర్ రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 8 (ప్రభాత ఉదయం)**

మారుతున్న కాలానికి అనుగుణంగా నేర పరిశోధనలో అత్యాధునిక కృత్రిమ మేధ సాంకేతికతను పోలీసు శాఖ సమర్థవంతంగా వినియోగించుకోవాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ఆర్.బి.వి.ఆర్.ఆర్. తెలంగాణ పోలీస్ అకాడమీలో ఆదివారం నాడు 'తెలంగాణ పోలీస్ రిట్రీట్-2026' ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తాను తొలిసారి శాసనసభ్యుడిగా ఎన్నికైన సమయంలో రాష్ట్రంలో తీవ్రవాదం విస్తృతంగా ఉండేది. పోలీసు అధికారుల అలుపెరగని కృషి, త్యాగాల వల్ల నేడు తీవ్రవాదం అంతమైందన్నారు. సెలవులు కూడా లేకుండా విధులు నిర్వర్తిస్తూ, ఎందరో అధికారులు, సిబ్బంది ప్రాణత్యాగం చేశారనీ,వారి సేవలకు ఎప్పటికీ గౌరవం ఉంటుందని కొనియాడారు. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేలా పోలీసింగ్ వ్యవస్థను సిద్ధం చేయడమే ఈ రిట్రీట్ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. పోలీసు అధికారులు తమ విధి నిర్వహణలో ప్రజలకు వాస్తవంగా న్యాయం చేస్తున్నామా? లేదా? అని స్వీయ విమర్శ చేసుకోవాలని మంత్రి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు నమ్మకం కలిగించినప్పుడే వ్యవస్థకు గుర్తింపు వస్తుందన్నారు. ఈ రెండు రోజుల రిట్రీట్ ద్వారా సమీక్షించుకుని, తెలంగాణ పోలీస్ శాఖకు మరింత ఖ్యాతి తీసుకురావాలని ఆకాంక్షించారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ... రిట్రీట్ లో ..మిగతా 2లో



# విశ్వవిజేతగా భారత్

## ఫైనల్లో కివీస్ చిత్తు..

**అహ్మదాబాద్, మార్చి 8 (ప్రభాత ఉదయం)**

అహ్మదాబాద్‌లో భారత పురుషుల క్రికెట్ జట్టు అద్భుతం చేసింది. రెండున్నరేళ్ల కిందట ఎక్కడైతే అభిమానులకు గుండె కోత మిగిల్చిందో.. ఇప్పుడు అదే వేదికలో చరిత్రను తిరగరాసింది. టీ20 వరల్డ్‌కప్-2026 విజేతగా టీమిండియా అవతరించింది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో చిత్తు చేసిన భారత జట్టు.. ముచ్చటగా మూడోసారి టైటిల్‌ను ముద్దాడింది.

తద్వారా అత్యధిక సార్లు టీ20 ప్రపంచకప్ టైటిల్ గెలిచిన జట్టుగా మెన్ బ్లూ నిలిచింది. అంతేకాకుండా వరుసగా రెండోసారి పొట్టి ప్రపంచకప్ గెలిచిన జట్టు కూడా టీమిండియానే కావడం విశేషం. భారత్ 2007,2024లో విశ్వవిజేతలగా నిలవగా.. ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో మరోసారి కప్ కొట్టి సత్తాచాటింది. దీంతో దేశవ్యాప్తంగా సంబరాలు అంబరాన్ని అంటాయి.

దంచి కొట్టిన భారత బ్యాటర్లు

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ తొలుత భారత్‌ను బ్యాటింగ్‌కు అహ్వానించాడు. అయితే శాంట్నర్ తీసుకున్న నిర్ణయం మిస్ ఫైర్ అయింది. భారత బ్యాటర్లు విధ్వంసం సృష్టించారు. సంజూ శాంసన్(46 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్‌లతో 89), అభిషేక్ శర్మ(52), ఇషాన్ కిషన్(54) హాఫ్ సెంచరీలతో సత్తాచాటారు. ఆఖరిలో శివమ్ దూబే(8 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 26) మెరుపులు మెరిపించాడు.

సంజూ, అభిషేక్ తొలి వికెట్‌కు 98 పరుగుల అద్భుతమైన భాగస్వామ్యాన్ని అందించారు. ఓ దశలో భారత్ 300 పరుగుల మార్క్ అందుకునేలా కన్పించింది. కానీ మిడిల్ ఓవర్లలో వికెట్లు కోల్పోవడంతో నిర్ణీత ఓవర్లలో భారత్ 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. టీ20 ప్రపంచకప్ ఫైనల్లో అత్యధిక స్కోర్ సాధించిన జట్టుగా భారత్ చరిత్ర సృష్టించింది.

బుమ్ బుమ్ బుమ్రా..

అనంతరం 256 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేధించలేక కివీస్ చతికల పడింది. 19 ఓవర్లలో 159 పరుగులకు న్యూజిలాండ్ కుప్పకూలింది. భారత బౌలర్లలో పేస్ గుర్రం జస్ప్రీత్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. బుమ్రా తన 4 ఓవర్ల కోటాలో కేవలం 15 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. అతడితో పాటు అక్షర్ పటేల్ మూడు, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ తలా వికెట్ సాధించారు. కివీస్ బ్యాటర్లలో సీఫర్ట్ (52) టాప్ స్కోరర్ నిలిచాడు.

# బం-రుక్న్-ఉద్-దౌలా చెరువును ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి




బుమ్రుకున్ దౌల చెరువును ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి

**రాజేంద్రనగర్, మార్చి 8 (ప్రభాత ఉదయం) :**

తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ తీసుకుని హైదరాబాద్ అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తున్నామని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అన్నారు. బుమ్రుకున్ దౌల చెరువును ఆయన ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, హిమాయత్ సాగర్ ఎకో పార్క్ ను ఇప్పటికే ప్రారంభించుకున్నామన్నారు. కాలుష్యరహిత వాతావరణాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని చెప్పారు. దేశంలోనే హైదరాబాద్ గతంలో నెంబర్ 1 గా ఉండేది..కాని ఇప్పుడు నగరమంతా చెత్తతో నిండిపోయింది.. లండన్ థేమ్స్ నదిని అక్బరుద్దీన్ తో కలిసి సందర్శించాను నది పరిహాక ప్రాంతంలోనే నాగరికత వెలసిల్లింది అని గుర్తు చేశారు. మూసీకి వరదలు వచ్చినప్పుడు నిజాం నవాబు మోక్షగుండం విశ్వేరయ్యను తీసుకువచ్చి రిజర్వాయర్లు నిర్మించారు..ఓల్డ్ సీటీ కాదు ఇది ఒరిజనల్ సీటీ .. చాలా సుందరమైనది అన్నారు. ఒక వైపు ఛార్మినార్, మరో వైపు గొల్కొండ, ఉస్మానియా ఆస్పత్రి, ఫలక్ నుమా ఫ్యాలెస్ ఇలాంటి చారిత్రాత్మక ప్రాంతాలు ఇక్కడ ఉన్నాయి.. అన్నింటిని నిజాం సర్కార్ నిర్మించింది.. వాటిని రక్షించడానికి మా ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.. పాతబస్తీలో రోడ్ల విస్తరణ, ..మిగతా 2లో

## వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో
# మహిళలకు పెద్ద పీట : మంత్రులు




మెగా మహిళా రైతు మేళా లో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**రాజేంద్రనగర్, మార్చి 8 (ప్రభాత ఉదయం)**

వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో మహిళలను ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వం లో కృషి జరుగుతున్నదని, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వ్యవసాయ శాఖ, కోరమండల్ ఇంటర్నేషనల్ సహకారంతో రాజేంద్రనగర్ లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న మెగా మహిళా రైతు మేళా ను ఆదివారం ఆయన ప్రారంభించి ప్రసం గించారు. రెండు సంవత్సరాల రెండు నెలల కాలంలో తెలంగాణ ప్రభుత్వం రైతులను కాపాడుకోవడం కోసం, రైతు ఆదాయంతో పాటు తెలంగాణ ఆదాయాన్ని పెంచడానికి లక్షా నాలుగు వేల కోట్లను ఖర్చు చేసిందన్నారు. రాష్ట్రంలోని 25 లక్షల మంది రైతులకు రూ.21వేల కోట్ల రుణ మాఫిని చేయడం జరిగిం దన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా 500 కోట్లు ఖర్చు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుం దన్నారు. వ్యవసాయంలో మహిళా రైతాంగం కృషి మరువలేనిదని, పంట మార్పిడి విధానాలను అమలు చేయాలని, ప్రకృతి వ్యవసాయాన్ని చేయాలన్నారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి సహకారం, పరిశ్రమల సహకారం తీసుకుని రైతాంగానికి మేలు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ఉద్యాన పం బలకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. ఆయిల్ ..మిగతా 2లో



# కొత్త హంగులతో తెలంగాణ శాసన మండలి భవనం ప్రారంభం

**తెలంగాణ శాసన మండలి నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**

**అసెంబ్లీ ప్రాంగణంలోని పాత అసెంబ్లీ బిల్డింగ్‌లో ఇకపై మండలి సమావేశాలు**

**రూ.30 కోట్లతో పాత భవనాన్ని ఆధునీకరించిన ప్రభుత్వం**

**ఈసారి బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే నిర్వహణ**

**ఒకే ప్రాంగణంలో ఉభయ సభలు ఉండేలా రేవంత్ సర్కార్ నిర్ణయం**

2

# టి.జి.ఎస్.ఆర్.టి.సి హైదరాబాద్ రీజియన్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు ఘనంగా సన్మానం







**హైదరాబాద్, మార్చి 8(ప్రభాత ఉదయం)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి హైదరాబాద్ రీజియన్ ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడ డిపోలో ఘనంగా వేడుకలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి హైదరాబాద్ రీజియన్ కు చెందిన అధికారులు, సిబ్బంది, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రీజియన్ పరిధిలోని వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఆపరేషన్స్, మెకానికల్, ట్రాఫిక్, అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్, సెక్యూరిటీ తదితర విభాగాలలో ఉత్తమ సేవలు అందిస్తున్న మహిళా సిబ్బందికి ప్రశంసాపత్రాలు,స్మారక చిహ్నాలు అందజేసి అభినందనలు తెలిపారు. బర్కత్ పుర డిపో మేనేజర్ మంజుల, మహేశ్వరం డిపో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) అంజమ్మ, ఫారూఖ్ నగర్ అసిస్టెంట్ ఇంజనీర్ షాలిని, దిల్ కుష్ నగర్ సీనియర్ అసిస్టెంట్ (పి) అనుపమ, మిధాని డిపో చర్చిత(పి.డి) గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ సుప్రియ (మహేశ్వరం డిపో), ఉమాదేవి (బండ్ల గూడా డిపో), లక్ష్మి (రాజేంద్ర నగర్ డిపో), భారతమ్మ (ఆర్.టి.సి. కానిస్టేబుల్ – రాజేంద్రనగర్ డిపో), అత్యధిక ఇ.పి.కె సాధించిన నిర్మల హయత్ నగర్ 1 డిపో కండక్టర్ , రేణుక రాజేంద్ర నగర్ డిపో కండక్టర్లను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ.. మహిళలు సంస్థ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, టీజీఎస్ ఆర్టీసీ అభివృద్ధిలో మహిళా ఉద్యోగుల సేవలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తూ ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందించడంలో మహిళలు ముందుండటం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని అన్నారు.మహిళా ఉద్యోగుల సంక్షేమం, భద్రత , ప్రోత్సాహం కోసం భవిష్యత్తులో కూడ మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు సంస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజియన్ మేనేజర్ సుధా పరిమళ,సుదేత్ , రాజేంద్రనగర్ డిపో మేనేజర్ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో మహిళలకు పెద్ద పీట : మంత్రులు

మొదటి పేజీ తరువాయి...

ఫామ్ పంటకు ఎకరాకు రూ. 51వేల సబ్సిడీ ని అందచేస్తు రాష్ట్రంలో మూడు లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ ను సాగు చేయడానికి ప్రోత్సాహం అందజేసు న్నామన్నారు. తెలంగాణ లోని అన్ని ఉమ్మడి జిల్లాలలో ఆయిల్ ఫామ్ మిల్లులు కట్టడానికి పనులు జరుగుతున్నాయన్నారు. యాంత్రీకరణ ద్వారా రైతులకు చేయూతనందించి తెలంగాణ లో రైతులు నిలబడేటట్లు చూస్తున్నామన్నారు. మార్కెటింగ్ వ్యవస్థను స్థిరీకరించేందుకు అన్ని చర్యలు తీసుకుం టున్నామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రైతే రాజు అని అన్నారు. సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించుకుని ముందుకు సాగాలన్నారు. నేల ఆరోగ్యం కా పాడుకోవాలని, సారవంతమైన పంటలు పండించాలని సూచించారు. వరి ఉ త్పాదక తో దేశంలో తెలం గాణ మొదటి స్థానంలో ఉందని గుర్తు చేశారు. ఇరాన్ – ఇజ్రాయేల్ యుద్ధ ప్రభావం వల్ల పెట్రోల్, డీజిల్ ధరలు పెరగబోతున్నాయని వార్తలు వస్తున్నాయని, యూరియా, పప్పు దినుసుల కు సంబందించి ధరలపై ప్రభావం ఉండే ప్రమాదం ఉందని, ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచించాలన్నారు. సమావేశంలో పాల్గొన్న గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాలలో





సభ్యులుగా చేరాలన్నారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తు ప్రోత్సహిస్తుందన్నారు. పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, ఇందిరమ్మ క్యాంటీన్లు, వ్యాపారాలు ఏర్పాటు చేయడానికి వడ్డీ లేని రుణాలు అందజేస్తుందన్నారు. రెండు సంవత్సరాల కాలంలో మహిళ సంఘాలకు రూ.36వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందజేయడం జరిగిందన్నారు. వ్యవసాయం లో విత్తనం నాటే నుంచి మార్కెట్ కు తీసుకువెళ్లే వరకు మహిళలు కష్టపడుతుంటారని, అయినా మహిళలకు సరైన గుర్తింపు లభించడం లేదన్నారు. ప్రతి రంగంలో మహిళల పట్ల వివక్షత కనిపిస్తుం దన్నారు. ఐక్యరాజ్య సమితి 2026వ సంవత్సరాన్ని అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరం గా ప్రకటిం చిందని గుర్తు చేశారు. సంవత్సరం పొడవునా మహిళా రైతులను ప్రోత్సహిస్తు కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో ప్రభుత్వ



మహిళా రైతులకు అవార్డులు అందచేస్తున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క

చీఫ్ విప్ డాక్టర్ పి.మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాశ్ గౌడ్, భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ మ ంగీలాల్ జాట్, కోరమండల్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ శంకర్ సుబ్రమణ్యం, వైస్ ప్రెసిడెంట్ జివి సుబ్బారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మీన్ బాష, వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ గోపి, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ డాక్టర్ తారా సత్యవతి. వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ పీజీ స్టడీస్ డాక్టర్ బీ ఈశ్వరీ తదితరులు పాల్గొన్నారు

# కొత్త హంగులతో తెలంగాణ శాసన మండలి భవనం ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 8(ప్రభాత ఉదయం)**

తెలంగాణ శాసనసభ ప్రాంగణంలోని చారిత్రక పాత అసెంబ్లీ భవనం ఇకపై శాసన మండలి (లెజిస్లేటివ్ కౌన్సిల్)గా సేవలు అందించనుంది. అత్యాధునిక హంగులతో ఆధునీకరించిన ఈ భవనాన్ని ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే జరగనున్నాయి.నిజాం కాలం నాటి ఇండో–సార్సెనిక్ వాస్తుశైలిలో నిర్మితమైన ఈ భవనంలో గతంలో హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీ, ఆ తర్వాత ఉమ్మడి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరిగేవి. 2014 రాష్ట్ర విభజన తర్వాత దీనిని ఏపీ అసెంబ్లీకి కేటాయించారు. అయితే ఏపీ అసెంబ్లీ అమరావతికి తరలివెళ్లడంతో ఈ భవనం నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరింది. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అసెంబ్లీ మరియు కౌన్సిల్ రెండూ ఒకే ప్రాంగణంలో ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఈ హెరిటేజ్ భవనాన్ని





పునరుద్ధరించాలని నిర్ణయించారు. ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ (ఏకేటీసీ) సహకారంతో రూ.30 కోట్లతో 18 నెలల పాటు ఈ పనులు సాగాయి. ఇందులో అధునాతన డ్రైనేజీ, ఎలక్ట్రికల్ సిస్టమ్స్, ఫ్లోరింగ్ పనులు చేపట్టారు. సీఎం, ఛైర్మన్, వైస్ ఛైర్మన్ కోసం ప్రత్యేక ఛాంబర్లు, మీడియా హాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ భవనం పార్లమెంట్ తరహాలో ఎంతో అద్భుతంగా ఉందని, సభ్యులకు అన్ని సౌకర్యాలు కల్పించామని మండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. 2018 నుంచి ఇప్పటివరకు జూబ్లీహాల్‌లో మండలి సమావేశాలు జరుగుతుండగా, ఇకపై ఆ హాల్‌ను ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు వినియోగించనున్నారు. అలాగే ఉభయ సభల సంయుక్త సమావేశాల కోసం కొత్త సెంట్రల్ హాల్ నిర్మించే యోచనలో కూడా ప్రభుత్వం ఉంది.



మహిళా సంఘాల సభ్యులకు నమస్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# బం-రుక్న్-ఉద్-దౌలా చెరువును ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి...

మెట్రో రైలు నిర్మాణం కోసం భూ సేకరణ చేస్తున్నామన్నారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ లో నిర్మించబోతున్నాం అన్నారు. ఓవైసీ నుంచి ప్రభుత్వానికి పూర్తి సహకారం అభిస్తోంది.. హైదరాబాద్ నగరం చరిత్రను, ప్రభావాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది.. అందుకే ఆక్రమణలకు గురైన చెరువులను, నాలాను , పార్కులను పునరుద్ధరించడానికి ప్రభుత్వం అంకితభావంతో పనికచేస్తోందన్నారు. ప్రపంచంతో పోటీ పడాలని ప్రభుత్వం. ప్రయత్నం చేస్తోంద న్నారు. బతుకమ్మ కుంటను కబ్జా పెట్టుకున్న వాళ్లపైన కఠినంగా వ్యవహరించాం.. ఈ నాడు బతుకమ్మ కుంటలో ఆడబిడ్డలు బతుకమ్మ ఆడుతున్నారని గుర్తు చేశారు. బం–రుక్న్–ఉద్–దౌలా చెరువును కూడా పునరుద్దించాం.. లేక్ పోలీసింగ్ ఏర్పాటు చేయాలి.. చెరువు దగ్గరకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దు అంటు గ్రేటర్ కమీషనర్, హైడ్రా కమిషనర్ లకు ఆదేశాలు జారీ చేశారు. చెరువుల దగ్గర స్వయం సహాయక మహిళలతో స్టాల్స్ ఏర్పాటు చేయాలి.. లేక్ ఎనానమీ ని సృష్టించాలన్నారు. పాలు, పండ్లు కొనుక్కునే స్టాల్స్ ను చెరువుల దగ్గర ఏర్పాటు చేయాలని సూచన చేశారు. మూసీ పునరుద్దరణ కార్యక్రమాన్ని తీసుకున్నాం అన్నారు. హైదరాబాద్ లో రాత్రి ఒంటి గంట వరకు వ్యాపారాలు చేసుకునే వెసులుబాటు కల్పించాం..మూసీ పునరుద్దరణతో నైట్ బజార్ లు తీసుకురాబోతున్నాం అని ప్రకటించారు.రాత్రి అంతా మూసీ రివర్ ఫ్రంట్ లో వ్యాపారాలు చేసుకోవడం ద్వారా పాతబస్తీలో నిరుద్యోగులకు ఉపాధి కల్గబోతుందని తెలిపారు. మూసీ పునరుద్దరణలో పేదల ఇళ్లు పోతే వాళ్లకు ఇళ్లు కట్టించి ఇస్తాం.. ఇప్పటికే ప్రణాళిక తయారు చేస్తున్నామన్నారు.దీనిపైన అసదుద్దీన్ ఓవైసీతో మాట్లాడతాం..ఈ ప్రాంతం మనది.. దీన్ని రక్షించుకునే బాధ్యత మనందరిది అన్నారు. పాతబస్తీలో మూసీ పునరుద్దరణ కోసం ఎంఐఎం పార్టీ కార్యకర్తలకు అసదుద్దీన్ ఓవైసీ పిలుపునివ్వాలి అని విజ్ఞప్తి చేశారు. నిధులకు ఎలాంటి కొరత లేదు.. పాతబస్తీలో మెట్రోతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం.. మెట్రో రైలు కోసం వెంట వెంటనే నిధులు కేటాయిస్తున్నాం అన్నారు.

# తెలంగాణ పోలీస్ రిట్రీట్-2026

మొదటి పేజీ తరువాయి...

జరిగే చర్చలు వాస్తవికతకు దగ్గరగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా పోలీసు శాఖలో చేపట్టాల్సిన సంస్కరణలపై మేధోమథనం జరగాలన్నారు. ఓపెన్ ఫోరంలో అధికారులు తమ అభిప్రాయాలను నిర్భయంగా వెల్లడించి, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. జనాభా పెరుగుతున్న నిష్పత్తిలో సిబ్బంది నియామకం ఎప్పుడూ సాధ్యపడదని, అందుకే అందుబాటులో ఉన్న వనరులతోనే





పనితీరును ఎలా మెరుగుపరుచుకోవాలో యోచించాలన్నారు. ప్రస్తుతం దేశంలోనే తెలంగాణ పోలీస్ అగ్రస్థానంలో ఉందని, ఆ స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మరో మాజీ డీజీపీ హెచ్.జె. దొర మాట్లాడుతూ.. అధికారులు తమ అనుభవాలను రంగరించి శాంతిభద్రతల పరిరక్షణలో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ మాట్లాడుతూ.. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో అధికారులను ఆరు గ్రూపులుగా విభజించినట్లు తెలిపారు. వివిధ అంశాలపై లోతైన చర్చలు జరిపి నివేదికలు రూపొందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్‌బీ డైరెక్టర్ శిఖా గోయల్, శాంతి భద్రతల అదనపు డిజిపి మహేష్ ఎం భగవత్, గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీపీ అనిల్ కుమార్, 'ఈగల్' డైరెక్టర్ సందీప్ శాండిల్య, సైబరాబాద్ సిపి డాక్టర్ ఎం. రమేష్ సహా పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న జిష్ణుదేవ్ వర్మతో
# సీఎం రేవంత్ భేటీ..

**హైదరాబాద్, మార్చి 8(ప్రభాత ఉదయం)**

మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీపై వెళ్తున్న జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలు వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. త్రిపురకు చెందిన జిష్ణుదేవ్ వర్మ.. 2024, జులై 27న తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. అయితే తాజాగా పలు రాష్ట్రాల గవర్నర్లను కేంద్రం బదిలీ చేసింది. ఈ నేపథ్యంలో జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీ అయ్యారు. ఇక జిష్ణుదేవ్ వర్మతో జరిగిన భేటీలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# ప్రజాభవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

మొదటి పేజీ తరువాయి...

అడ్డుపడుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన వద్దంటున్నారా? తొలగింపులు వద్దంటున్నారో స్పష్టత ఇవ్వాలని కోరారు. నష్ట పరిహారం ఇచ్చే బఫర్ జోన్‌లోని ఇళ్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. 50 మీటర్ల బఫర్ జోన్ అనేది చట్టంలో ఉంది తాను మార్చలేనని, నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఎవరూ మీతో ఉండరని, ఓట్ల కోసమే మీ దగ్గరకు వస్తున్నారని తెలిపారు.

గాంధీ విగ్రహానికి రూ.70 కోట్లే ఖర్చు : గాంధీ విగ్రహం కట్టడానికి రూ.500 కోట్లు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, గాంధీ విగ్రహానికి రూ.70 కోట్లే ఖర్చు అవుతుందని సీఎం చెప్పారు. గాంధీ విగ్రహం వద్ద విజ్ఞాన మందిరానికి రూ.100 కోట్లు ఖర్చు చేస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో మహిళకు రక్షణ మాత్రమే కాదని, అవకాశాలు కూడా ఇస్తామని తెలిపారు. సోషల్ మీడియాలో అవాస్తవాల ప్రచారంపై ఫిర్యాదులకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.

"హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ నగరంగా మార్చాలి. హైదరాబాద్‌లో కాలుష్యం, దోమలు ఎక్కువగా ఉన్నాయంటున్నారు. మూసీని ప్రక్షాళన చేస్తామంటే అడ్డుపడుతున్నారు. మూసీ ప్రక్షాళన వద్దంటున్నారా? తొలగింపులు వద్దంటున్నారో స్పష్టత ఇవ్వండి. నష్టపరిహారం ఇచ్చే బఫర్ జోన్‌లోని ఇళ్లను తొలగిస్తాం. హైదరాబాద్‌లో ఏసీ ఈవీ బస్సులు తెస్తాం. ఈవీ వాహనాలు కొనుక్కుంటే జీరో ట్యాక్స్. కళాశాలకు వెళ్లే అమ్మాయిలకు ఈవీ స్కూటీలను ఇవ్వాలనుకుంటున్నాం." – రేవంత్ రెడ్డి, సీఎం



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బుమ్రుకున్ దౌల చెరువు, పార్కు ప్రారంభోత్సవం సందర్భంగా సైడ్ లైట్స్


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహిళా సంఘాలు తయారు చేసిన బ్యాగును చూపెడుతున్న డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ స్వాతీ...



బుమ్రుకున్ దౌల చెరువు ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ


సభలో పాల్గొన్న మహిళలు

**రాజేంద్రనగర్, మార్చి 8 (ప్రభాత ఉదయం):**

కబ్జాకు గురైన బుమ్రుకున్ దౌల చెరువును కాపాడి హైడ్రా ఆధ్వర్యంలో రూ.20 కోట్ల హెచ్ఎండీఏ నిధులతో చెరువును, పార్కును సుందరీకరించారు. సుందరీకరిం చిన చెరువు, పార్కు ను ఆదివారం రాత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎంపీ రాజ్యసభ ఎం అనిల్ కుమార్ యాదవ్, శాసనమండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్, మైనారిటీ గురుకుల విద్యా సంస్థల వైస్ చైర్మన్ ఫహీమ్ ఖురేషీ, హైడ్రా కమిషనర్ ఎ వి రంగనాథ్, గ్రేటర్ కమిషనర్ ఆర్ వి కర్ణన్, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ మంద మకరందు లు పాల్గొన్నారు.

**ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ని పొగడ్తలతో ముంచెత్తిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో పలు మార్లు మజ్లిస్ అధ్యక్షులు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ని పొగడ్తలతో ముంచెత్తారు. సదర్ సాబ్ అని అసదుద్దీన్ ఓవైసీ ని సంబోదిస్తు పాతనగరంలో మెట్రో రైలు ఏర్పాటు నేపధ్యంలో రోడ్డు విస్తరణ పనులు జరుగాలన్నా, చెరువుల కబ్జాలు తొలగించాలన్నా, మీరాలం చెరువు పై వంతెన నిర్మాణం జరుగాలన్నా నేను నిధులు తెస్తాను కానీ మజ్లిస్ నాయకులు, కార్యకర్తలు ఎలాంటి అడ్డంకులు సృష్టించకుండ సదర్ సాబ్ ఒక్క మాట చెప్తే ఎవరు అడ్డు చెప్పరు అని అన్నారు. మా ప్రభుత్వానికి సదర్ సాబ్ సపోర్ట్ గా ఉన్నారన్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ**

బుమ్రుకున్ దౌల పార్కును సుందరంగా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి ఏ రేవంతరెడ్డికి ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తన ప్రసంగంలో ధన్యవాదాలు తెలియజేశారు. హైదరాబాద్ కి దిల్ పురానా షహర్ అని ఇక్కడి మీరాలం చెరువు పై రూ.360 కోట్లతో నిర్మించనున్న వంతెన పనులకు ఈ నెల 14న శంకుస్థాపన చేయనున్నారని, యాకుత్పురాలో రూ.40 కోట్లతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు ప్రారంభించనున్నారని, మెట్రో కోసం దారుషిఫా నుంచి ఫలక్నుమా వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగగుతున్నాయని ఇవన్ని సంతోషకరమైన విషయాలన్నారు. ఫలక్నుమా లో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ సెంటర్ నిర్మాణానికి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారన్నారు. సమావేశంలో ముందుగా హైడ్రా కమిషనర్ ఏ వి రంగనాథ్ మాట్లాడుతూ, 100 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉండాల్సిన బుమ్రుకున్ దౌల చెరువు ను కబ్జా చేసి చెత్త చెదారం వేసి ఒక డంపింగ్ యార్డుగా చేశారని గుర్తు చేశారు. హైడ్రా ఆధ్వర్యంలో 2024 అగస్టు 10వ తేదీన 4.5 ఎకరాలలో చెత్త చెదారం తో కంపుకొడుతు ఉన్న ఈ ప్రాంతంలో ఉన్న ఆక్రమణలను తొలగించి 17 ఎకరాలను చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో బుమ్రుకూన్ దౌల చెరువు ను పునర్నిర్మాణం కోసం హెచ్ఎండీఏ కేటాయించిన రూ.20 కోట్లతో చెరువును సుదరీకరించడం జరిగిందన్నారు. పార్కుల నిర్మాణం, 15 కిలోమీటర్ల వాకింగ్ ట్రాక్ను నిర్మిం చామన్నారు. ఈ చెరువును రెండవ నిజాం నవాబుల వద్ద ప్రధానమంత్రి గా ఉన్న మీర్ మూసా ఖాన్ 1770 లో నిర్మించినట్లు చరిత్ర చెబుతుందన్నారు. ఆ నాడు ఆయన నిర్మించిన 600 మీటర్ల ఒరిజినల్ బండు నేటికి ఉందన్నారు.

**ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ గౌరాహజరు :**

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శాస్త్రీపురం కాలనీలో పునర్నిర్మించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం రాత్రి ప్రారంభించుకున్న బుమ్రుకున్ దౌల చెరువు ప్రారంభోత్సవానికి రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ హాజరు కాలేదు. మధ్నాహ్నం వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన మెగా మహిళ రైతు మేళా లో పాల్గొన్న ఆయన బుమ్రుకున్ దౌల చెరువు ప్రారంభోత్సవానికి రాకపోవడం పట్ల పలువురు చర్చించుకోవడం కనిపించింది.

# రైతాంగం సంక్షేమంలో కోరమండల్ ఇంటర్నేషనల్ కృషి

## ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ సుబ్రమణ్యం


మంత్రి సీతక్క కు కానుక బహుకరిస్తున్న కోరమాండల్ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ శంకర సుబ్రమణ్యం, వైస్ ప్రెసిడెంట్ జీవి సుబ్బారెడ్డి


మహిళా రైతులకు అవార్డులు అందచేస్తున్న కోరమాండల్ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ శంకర సుబ్రమణ్యం, వైస్ ప్రెసిడెంట్ జీవి సుబ్బారెడ్డి,



మాట్లాడుతున్న కోరమాండల్ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ శంకర సుబ్రమణ్యం



రమావత్ సుగుణ



ఏర్పుల సుగుణమ్మ


కె మొగిలమ్మ


అవార్డులు అందుకున్న జర్నలిస్టులు మల్లిక్, నరేష్ లు

**రాజేంద్రనగర్, మార్చి 8 (ప్రభాత ఉదయం)**

కోరమండల్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 200 మంది మహిళా రైతులకు డ్రోన్లను అందచేసి ప్రోత్సహించిందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ సుబ్రమణ్యం, వైస్ ప్రెసిడెంట్ జివి సుబ్బారెడ్డిలు అన్నారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కోరమండల్ ఇంటర్నేషనల్ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా మహిళా రైతు మేళా లో 25 మంది అభ్యుదయ మహిళా రైతులకు అవార్డులు అందజేశారు. అవార్డుల క్రింత ఒక చీర, మెడల్, సర్టిఫికెట్ను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రైతులు నూతన పద్దతులు అవలంబించడానికి ఎప్పుడు ముందుంటారని, వారికి ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉం దన్నారు. రాజేంద్రనగర్ లో మెగా మహిళా రైతు మేళా ను. 30 వరకు స్టాల్ ను ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించిన వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా ఉన్న మహిళా రైతులు మారుతున్న కాలానుగుణంగా వ్యవసాయంలో మార్పులను పాటిస్తు ముందుకు సాగాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి బడ్జెట్ లో 20 శాతం నిధులను కేటాయించడం సంతోషకరమన్నారు.

మారుతున్న కాలానుగుణంగా వ్యవసాయంలో మార్పుల ను పాటిస్తు ముందుకు సాగాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి బడ్జెట్ లో 20 శాతం నిధులను కేటాయించడం సంతోషకరమన్నారు. సాగు విస్తీర్ణం 220 లక్షల ఎకరాలకు చేరడం సంతోషకరమన్నారు. పత్తి, కంది, వేరుశనగ, పామాయిల్ సాగులో కూడా తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన ప్రగతి ని సాదిస్తుందన్నారు. మా మన గ్రోమోర్ కేంద్రాల ద్వారా 20 లక్షల మంది రైతులతో నేరుగా సేవలు అందిస్తున్నామన్నారు. గ్రామీణ యువత వ్యవసాయంలో లాభదాయకమైన ఆదాయాన్ని కోరుకుంటున్నారన్నారు. నేలను పాడు చేసే యూరియాను వాడకం తగ్గిం చాలన్నారు. నానే ఎరువులు, ద్రవ రూపంలో ఎరువులు, బయో ఫెస్టిసైడ్స్ వంటి సాంకేతికతను రైతులు అవలభించాలని సూచించారు.

**అవార్డులు అందుకోవడం సంతోషంగా ఉంది: రమావత్ సుగుణ**

నల్గొండ నల్గొండ జిల్లా, మర్రిగూడ మండలం, రాజ్య తండా కు చెందిన టమాట మహిళా రైతు రమావత్ సుగుణ మెగా మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రులు, అధికారుల చేతుల మీదుగా అవార్డు అం దుకుంది. 13 ఎకరాల రైతు గా ఉన్న ఆమె ఐదు నుంచి ఆరు ఎకరాలలో టమాట పండిస్తు, రూ.5లక్షల వరకు ఆదాయాన్ని పొందుతుండటంతో ఆమెను ఆవార్డుకు ఎంపిక చేసి అందజేశారు. అవార్డు పొం దడటం చాలా సంతోషంగా ఉ ందని రమావత్ సుగుణ అన్నారు.

**మహిళా దినోత్సవం నాడు పెద్దల ముందు ఆవార్డు తీసుకోవడం సంతోషాన్నిచ్చింది : ఎర్పుల సుగుణమ్మ, నల్గొండ :**

నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం, లెంకలపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ మహిళా రైతు ఎర్పుల సుగుణమ్మకు ఐదెకరాల భూమి ఉంది. ఆమె ఏడాది పొడవునా తమ పొలంలో బంతిపూలు సాగు చేస్తు 120 రోజులకు రూ.1.5లక్షలను సంపాదిస్తుంది. దీంతో ఆమెకు అవార్డును అందజేశారు. పెద్దల సమక్షం లో తనకు అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.

**చిరుధాన్యాల పంటల సాగు లో అనేక విజయాలు అందుకున్నాను: కె మొగిలమ్మ :**

సంగారెడ్డి జిల్లా జరసంగి మండలం, పొట్టిపల్లి గ్రామానికి చెందిన కె మొగిలమ్మ చిరుధాన్యాల రైతు, డక్కన్ డవలప్మెంట్ సోసైటీ సహకారంతో ఆమె ఐదు వేల మంది మహిళా రైతులకు ప్రతినిధి గా ఉం టున్నారు. చిరుధాన్యాలు పండించినందుకు ఇప్పటి వరకు అనేక అవార్డులు పొందుకున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా అవార్డు రావడం ఎంతో సంతోషాన్నిచ్చింది.

ఉత్తమ జర్నలిస్టులుగా మల్లిక్ (ఈ టీవీ), నరేశ్ (వీ6), లక్ష్మీ అలియాస్ లక్కీ (ఏబీఎన్)లకు అవార్డులు అందజేశారు.


15 సంవత్సరాలలోపు బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకా వేస్తున్న డాక్టర్లు

# 15 సంవత్సరాల లోపు బాలికలకు ఉచితంగా గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకాలు

## డీ ఎం హెచ్ ఓ డాక్టర్ లలితాదేవి

**రాజేంద్రనగర్, మార్చి 8 (ప్రభాత ఉదయం):**

14 నుంచి 15 సంవత్సరాల లోపు బాలికలకు ముందస్తు జాగ్రత్తగా గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్పీవీ టీకాలు ఇస్తున్నామని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణీ డాక్టర్ లలితాదేవి తెలిపారు. బుద్వేల్ లోని రాజేంద్రనగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఆదివారం గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకాలు ఇచ్చే కార్యక్రమాన్ని ఆమె లాంచనంగా ప్రారంభిం చారు. ప్రజా పాలన, పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ముక్యమంత్రి ఎ రేవంత్రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా, జిల్లా మంత్రి డి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే సహకారంతో ఈ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ లో చేపడుతున్నామన్నారు. ఆ విదంగానే జిల్లాలోని కొండాపూర్, వనస్థలిపురం, హయత్నగర్, శంషాబాద్, చేవెళ్ల, షాద్నగర్, మహేశ్వరం ప్రాం తాలలో కూడా బాలికలకు ఈ టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు. 99 రోజుల పాటు ఈ టీకా కార్యక్రమం ఉంటుందన్నారు. ముందుగా బాలికలకు ఇస్తున్నామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు తర్వాత ఈ కార్యక్రమాన్ని అన్ని వయస్సుల వారికి విస్తరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ షీబా హయత్, డాక్టర్ విజయ పూర్తిమ. డాక్టర్ రాజు, డాక్టర్ రేఖారాణి, కేశవులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మహిళలకు సంపూర్ణ భద్రత

## బిజెపి ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

**రాజేంద్రనగర్, మార్చి 8(ప్రభాత ఉదయం)**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మహిళలకు సంపూర్ణ భద్రత లభిస్తుందని బిజెపి రాజేంద్రనగర్ సర్కిల్ నాయకులు అన్నారు. ఆదివారం హైదర్ గూడ డివిజన్ లో బిజెపి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. డివిజన్ అధ్యక్షుడు సుల్గే వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకులకు సన్మానం జరిగింది. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ నాయకత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా దేశ మహిళల ప్రతిష్ట మరింత పెరిగిందని అన్నారు. చట్టసభలోమహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించడంతోపాటు దేశవ్యాప్తంగా సౌచాలయాలను నిర్మించి మహిళల గౌరవాన్ని పెంచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు.... సీనియర్ నాయకులు ఎన్ మల్లారెడ్డి, కొమురయ్య, అనురాధ ,సరిత పద్మ రెడ్డి, ఉమా విజయ రెడ్డి, గాయత్రి, కృష్ణవేణి, అమృత, అనుష ,ఉమాజీ కాడం సుధాకర్ విజయ్ కుమార్ వెంకట్ రెడ్డి శశికాంత్ శర్మ అమర్నాథ్ రెడ్డి విజయ స్వామి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు


బండ్లగూడ సమీపంలోని ఇమ్మానుయేల్ చర్చ్ పాస్టరమ్మ ను సన్మానిస్తున్న సంఘు సభ్యులు


మహిళా దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ మన్నా చర్చ్ లో పాస్టమ్మ సీహెచ్ ప్రభావతి, సంఘు సభ్యులు


పార్టీ కోసం పనిచేసిన వారి కుటుంబ సభ్యులకు సన్మానం చేస్తున్న సీపీఐ నాయకులు

**బుద్వేల్, మార్చి 8(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు సంతోషంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో పాల్గొన్నారు. కేకులు కట్ చేసుకుని సన్మానాలు చేసుకున్నారు. ఒకరికొకరు గులాబీ పూలు ఇచ్చుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు


రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర మహిళా మండలి భవనంలో మహిళా దినోత్సవం వేడుకలలో పాల్గొన్న దుంభాల ఝాన్సీ రెడ్డి, ఎం యాదమ్మ యాదవ్, పి ఉమామహేశ్వరి, పచ్చ అనిత, లక్ష్మీ నర్సు, అండాలు, రజియా తదితరులు


బుద్వేల్ క్రీస్తు గుట్ట లో గల కోనేటి ప్రార్థన మందిరం లో పాస్టరమ్మ యేసు మణి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

# ద్రాక్ష తోటకు వెళ్లి నచ్చిన పండును కోసుకుంటున్న కొనుగోలుదారులు



తోటలో ద్రాక్ష పండ్లు కోస్తున్న మహిళ



ద్రాక్ష పండ్లు కోస్తూ....సంతోషంగా...



కుటుంబ సభ్యులతో వచ్చి ద్రాక్ష పండ్లు కోస్తూ సంతోషిస్తున్న మహిళలు



**రాజేంద్రనగర్, మార్చి 8 (ప్రభాత ఉదయం)**

పండ్లు కావాలంటే మార్కెట్ కు వెళ్లి కొనుక్కుంటాం. అవి మందులు వేసి మక్కించినవా లేదా సహజంగానే పండినవా అని తెలియదు. అయితే రాజేంద్రనగర్ లోని ద్రాక్ష పరిశోధన స్థానంలో మాత్రం నేరుగా ద్రాక్ష తోటలోపలికి వెళ్లి ద్రాక్ష పండ్లు కోసుకునే అవకాశం కల్పిస్తున్నారు. దీంతో ప్రజలు కుటుంబాలతో కలసి వచ్చి ద్రాక్ష తోటలో నేరుగా ద్రాక్ష పండ్లు కోసుకుం టున్నారు. ఆదివారం కావడంతో రాజేంద్రనగర్ లోని ద్రాక్ష తోట పండ్లు కోసుకునే వారి తో కళకళలాడుతు కనిపించింది. ద్రాక్ష తోటను వేలం పాట లో తీసుకున్న కోరని మహేశ్ కుటుంబ సభ్యులు దగ్గరుండి పండ్లు కొనడానికి వచ్చిన వారికి మార్గదర్శనం చేస్తున్నారు. ద్రాక్ష పండ్లను నేరుగా తామే కోసుకుంటుండటం తో పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న కేటి దొడ్డి మండల నాయకులు

## జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కుమారుడు రిషప్షన్ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి8(ప్రభాత ఉదయం)**

గద్వాల జిల్లా అదన కలెక్టర్ లక్ష్మీనారాయణ కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకలు ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగాయి. జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలో కేటిదొడ్డి మండల నాయకులు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి హార్దిక శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డి అశోక్, రాజేష్, రఘు, సాగర్, పరశురాముడు, తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలి

### అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 8(ప్రభాత ఉదయం)**

పాఠశాలలు , అంగన్‌వాడీ కేంద్రాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అదనపు కలెక్టర్ బి. నర్సింగ్ రావు సూచించారు. అదివారం గద్వాల మండలం బస్రా చెరువు గ్రామంలో మరియు ధరూర్ మండలం కోతుల గిద్ద గ్రామంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు,అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలు , వ్యర్థాల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్ ను పరిశీలించారు. పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థులు , చిన్నారులకు ఆరోగ్యకరమైన,శుభ్రమైన వాతావరణం కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలని, తాగునీరు, మరుగుదొడ్లు , ఇతర మౌలిక సదుపాయాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలను పాఠశాల స్థాయిలో నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతున్నాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల మండల ఎంపీఓ చంద్రకళ,ధరూర్ మండల ఎంపీడీవో కృష్ణ మోహన్,సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

## పాలకుర్తి పీహెచ్‌సిలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం

### గర్భాశయ గ్రీవా క్యాన్సర్‌ను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది

### జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. కె. మల్లిఖార్జున రావు

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 08(ప్రభాత ఉదయం):**

జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి (డిఎమ్ఎచ్ఓ ) డా. కె. మల్లిఖార్జున రావు పాలకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి ) లో ఆదివారం హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. మల్లిఖార్జున రావు మాట్లాడుతూ, హ్యూమన్ పాపిలోమా వైరస్ (ఎచ్పివి ) టీకా మహిళల్లో ఎక్కువగా కనిపించే గర్భాశయ గ్రీవా క్యాన్సర్‌ను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ టీకా కార్యక్రమం ద్వారా యువతులకు చిన్న వయస్సులోనే రక్షణ కల్పించి, నిరోధక ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఆరోగ్య సిబ్బందితో మాట్లాడి, టీకా కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లను సమీక్షించారు. అలాగే అర్హులైన లబ్ధిదారులను సమీకరించడం, సురక్షితంగా టీకాలు ఇవ్వడం యూ-విన్ పోర్టల్‌లో ఖచ్చితమైన నమోదు చేయడం పై వైద్య అధికారులు, ఫీల్డ్ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డా. నరేందర్ డిసిఎచ్ఎస్, డా. పరమేశ్వరి మెడికల్ సుపరింటెండెంట్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. శ్యాంకుమార్, మెడికల్ ఆఫీసర్లు డా. ఉష, డా. గాయత్రి, ఎంపీడీఓ రవీందర్ సూరి, ఎంపీఓ త్రినాథ్ రెడ్డి, ఎంఈఓ నర్సయ్య, సర్పంచ్ విజయ, ఉప సర్పంచ్ కిరణ్, వార్డు సభ్యులు దస్తగిరి, శ్రీకాంత్, మమత, సునీల్, అనుష, సుధాకర్, ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




మహిళా పోలీస్ ను సన్మానం చేస్తున్న ఎస్ఐ

## దేవరుప్పుల పోలీస్ స్టేషన్‌లో ఘనంగా మహిళా దినోత్సవం

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 08(ప్రభాత ఉదయం)**

జిల్లా లోని దేవరుప్పుల మండల పోలీస్ స్టేషన్ లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బందిని ఎస్ఐ ఊర సృజన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్స్ శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మహిళాలకు చీరెలను పంపిణి చేశారు.



## మాజీ అడిషనల్ ఎస్పీ ఎం సర్వేశ్వర్ రెడ్డి కుమారుడు వివాహ వేడుకలకు హాజరైన అధికారులు, నాయకులు

**హైదరాబాద్, మార్చి 8(ప్రభాత ఉదయం)**

వనపర్తి జిల్లా పెద్దవందడి మండలం చిలకటోని పల్లి కి చెందిన రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ మానాజీపేట జ్యోతి సర్వేశ్వర్ రెడ్డి దంపతుల కుమారుడు సాయి దినేష్ రెడ్డి వివాహం ధర్మవరపు సావిత్రి విజయేంద్ర కుమార్ దంపతుల కూతురు మానస తో జరిగింది. ఆదివారం హైటెక్ సిటీ లోని శిల్పకళా కళావేదికలో జరిగిన వివాహ వేడుకలకు రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ ఎం ప్రభాకర్ రెడ్డి, రిటైర్డ్ ఎస్పి వెంకటస్వామి, వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు మూలమళ్ళ భీమ్ రెడ్డి అక్షరారెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నల్లచెరువు సుందరీకరణ ప్రారంభోత్సవం


### సభకు వచ్చేవారు తమ వాహనాలను మెట్రో పార్కింగ్ లో పార్క్ చేయాలి

### కూకట్ పల్లి ట్రాఫిక్ సిఐ తిమ్మప్ప

**కూకట్ పల్లి, మార్చి 8 (ప్రభాత ఉదయం)**



నేడు జరగబోయే నల్ల చెరువు సుందరీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉందని ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ తిమ్మప్ప మాట్లాడుతూ వేదిక సమీపంలో స్థలాభావం ఉన్న కారణంగా సభకు వచ్చే వారు తమ వాహనాలను మెట్రో పార్కింగ్ లో కానీ, ఐడీఎల్ సరస్సు సమీపంలో పార్క్ చేసి కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఈ ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి సూచనలను పాటించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ తిమ్మప్ప కోరారు.



## మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలి

### మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి సునీతా మహేందర్ రెడ్డి


**కూకట్ పల్లి, మార్చి 8 (ప్రభాత ఉదయం)**

మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం హౌసింగ్ బోర్డు ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి సునీతా మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి మహిళ ఎవరికి దేనికోసం భయపడాల్సిన అవసరం లేదని అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోవాలని పిలుపునిచ్చారు. బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకంలో మహిళలకే పెద్ద పీట వేస్తుంది అన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో సీఎం పనిచేస్తున్నారన్నారు. ప్రతి మహిళ వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంప్రదాయ నృత్యాలు ఆహుతులను విశేషంగా ఆలోచించాయి. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన పలువురు మహిళలను శాలువాలతో, మెమెంటోలతో సత్కరించారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకుడు గాలి బాలాజీ, మేడ్చల్ జిల్లా మహిళా పార్టీ అధ్యక్షురాలు లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ పుష్పరెడ్డి, పార్టీ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు, నాయకురాలు, బ్లాక్ డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ వారణాసి నాగేశ్వరరావు చారి రచించిన పరశురామ శతక గ్రంథావిష్కరణ

**గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి8 (ప్రభాత ఉదయం)**

జాతీయ సాహిత్య పరిషత్తు 23వ మహాసభలో ఈరోజు ఉప్పరిగూడ మల్కాజ్ గిరి సికింద్రాబాద్‌లోని వాత్సల్య సింధు బాలుర ఆవాస కేంద్రం లోఅంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గద్వాల వాస్తవ్యులు పద్య కవి జ్ఞాన జ్యోతి అవార్డు గ్రహీతలు శ్రీ వారణాసి నాగేశ్వరరావు సార్లు రచించిన పరశురామ శతక గ్రంధా ఆవిష్కరణ జరిగింది. ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అఖిల భారత సాహిత్య పరిషత్ పూర్వ అధ్యక్షులు తెలుగు శాఖ ఉస్మానియా యూనివర్సిటీ, ఆచార్య శ్రీ మసన చిన్నప్ప గారు పూర్వ అధ్యక్షులు తెలుగు శాఖ ఉస్మానియా యూనివర్సిటీ, బా డాక్టర్ భాస్కరయోగి సహాయ ఆచార్యులు తెలుగు శాఖ పాలమూరు యూనివర్సిటీ, ప్రొఫెసర్ ముదిగొండ శివ ప్రసాద్ గారు చారిత్రక నవలా చక్రవర్తి, డాక్టర్ ఉమ్మెంతల మహేశ్వర్ ప్రాంత ఉపాధ్యక్షులు జాతీయ సాహిత్య పరిషత్ మహబూబ్‌నగర్ గ్రంధావిస్కరణ చేసి వారణాసి నాగేశ్వరరావు చార్ల గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా. భాస్కర్ యోగి మాట్లాడుతూ... ఈ ఆధునిక కాలంలో పద్య గ్రంథాలు రాస్తూ వాటిని వెలుగులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్న వారన వారణాసి




నాగేశ్వరరావు ని అభినందిస్తూ వారు భక్తకవి పోతనలోభక్తిని, కాసుల పురుషోత్తమ కవి లోని ఆర్తిని, వారి పద్యాలలో చూస్తున్నట్టుగా ఉంది వారు మన కాలంలో ఉండడం మన అదృష్టం అని చెప్పి కొనియాడారు ఈ సందర్భంగా వారణాసి నాగేశ్వరరాచారిని కవులు ఘనంగా సన్మానం చేశారు.

# పెంచిన వంట గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలి

## సిపిఎం కూకట్పల్లి మండల కమిటీ డిమాండ్

**కూకట్ పల్లి, మార్చి 8 (ప్రభాత ఉదయం)**



పెంచిన వంట గ్యాస్ ధరను, వాణిజ్య సిలిండర్ ధరను ఉపసంహరించుకోవాలని కోరుతూ సిపిఎం కూకట్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కూకట్ పల్లి వెంకట్రావు నగర్ కాలనీలో, హనుమాన్ నగర్ బస్తీలో నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యవర్గ సభ్యులు ఐ రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్, మండల కమిటీ నాయకులు పల్లి ధర్మారావు, సిఐ టీ యు నాయకులు బోరెల్లి రాములు, డివైఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి చైతన్య పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ రెండు దేశాలు కలిసి ఇరాన్ పై కక్షపూరితంగా దాడి చేస్తూ యుద్ధాలను కొనసాగిస్తున్నదని దీని మూలంగా చమురు గ్యాస్ ధరలు కోతలు విధించబడినయని, దీంతో కేంద్ర బిజెపి ప్రభుత్వం నక్క పై తాటికాయ పడ్డట్టుగా వంటగ్యాస్ ధర 60 రూపాయలకు పెంచుతూ అలాగే వాణిజ్య సిలిండర్ ధర 115 రూపాయలకు పెంచుతూ మూ ల్గే నక్క పై తాటికాయ పడ్డట్టు సామాన్యులపై భారాలు మోపిందని అన్నారు. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని ఏమి కొనలేని తినలేని పరిస్థితిలో చాలీచాలని జీతాలతో సామాన్య ప్రజలు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని, ఇప్పుడు చమురు ధరలు, గ్యాస్ ధరలు పెంచేసి మరింత భారం వేసిందని అన్నారు. అందుకే యుద్ధాలు వద్దు శాంతి ముద్దు అని సిపిఎం పార్టీ ఎప్పటినుంచో హెచ్చరిస్తున్న మోడీ మాత్రం ఇజ్రాయిల్ తో ట్రంప్ తో దోస్తీ చేస్తూ మన విదేశాంగ విధానాన్ని తాకట్టు పెట్టిందని అన్నారు. ఇప్పటికైనా మేల్కొని యుద్ధాలను ఖండించాలని, శాంతిని కోరాలని డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జయపాల్, జై శివ, హేమ, లక్ష్మి, ఆదర్శ, మల్లమ్మ, అభిలాష్, నందిని, జాన్ వెస్లీ, కృష్ణారావు, బాల్రాజ్, త్రివేణి, లక్ష్మీనారాయణ, జ్యోతి, పార్వతి, భారతి, రజిత, బేగం, జ్యోతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



హాస్పిటల్ ను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

# స్టేషన్ ఘనపూర్‌లో కలెక్టర్ విస్తృత పర్యటన

### సిఎచ్ సి , 100 పడకల ఆసుపత్రి, మున్సిపల్ కమిషనర్ కార్యాలయ సందర్శన

### మెరుగైన వైద్యం అందించాలి

### ఎక్స్ రే, డయాలసిస్ సేవలని అందుబాటులోకి రావాలి

### 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం కావాలి

### కార్యాలయ పరిసరాలు పరిశుభ్రం గా ఉండాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, మరియు మార్చి 08(ప్రభాత ఉదయం):**

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్టేషన్ ఘనపూర్ లో ఆదివారం విస్తృతం గా పర్యటించి పలు ఆకస్మిక తనిఖీ లు నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని సందర్శించి ఆసుపత్రి పరిసరాలు, మందులను, టాయిలెట్స్ , వార్డ్ నిర్వహణ, ఇలా ప్రతీ అంశాలని కలెక్టర్ క్షుణ్ణం గా పరిశీలించారు. ప్రతీ వార్డ్ పరిశుభ్రం గా ఉండాలని, సరిపడా మందులను అందుబాటులో ఉంచుకోవాలని శానిటేషన్, తదితర అంశాల మీద వైద్య అధికారులకు కలెక్టర్ పలు సూచన లను తెలిపారు. అనంతరం వివిధ అనారోగ్య సమస్య లతో బాధ పడుతూ వైద్యం తీసుకుంటున్న రోగుల దగ్గరికి కలెక్టర్ వెళ్లి వారి అనారోగ్య సమస్య లను తెలుసుకొని, అందుకు తగ్గ వైద్యం అందుతుంద.. లేదా, సమయానికి డాక్టర్ లు అందుబాటులో ఉంటున్నారా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. వైద్య అధికారులతో మాట్లాడుతూ ఎక్స్ రే సేవలను వెంటనే, అలాగే డయాలసిస్ సేవలను కూడా వారం రోజుల్లో అందుబాటులోకి తీసుక రావాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణం లో ఉన్న 100 పడకల ఆసుపత్రి ని పరిశీలించి, ఇప్పటివరకు ఎంత మేరకు నిర్మాణ పనులు అయ్యాయి ఇంకా ఏమిమి పనులు పెండింగ్ లో ఉన్నాయన్న వివరాలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరగాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మున్సిపల్ కమిషనర్ కార్యాలయాన్ని సందర్శించి... ప్రతీ గది నిర్వహణ ని కలెక్టర్ క్షుణ్ణం గా పరిశీలించి.. కార్యాలయ నిర్వహణ మీద, పరిసరాల పరిశుభ్రత మీద మున్సిపల్ కమిషనర్ కి కలెక్టర్ పలు విషయాలను తెలియజేశారు. అలాగే కొత్తగా ఎన్నికయిన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, వార్డు సభ్యులు కలెక్టర్ ని కలవగా. వారికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పరిశీలన కార్యక్రమం లో వైద్య అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.




మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్

# మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

### టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్

### మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 08(ప్రభాత ఉదయం)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా కమిటీ అధ్యక్షురాలు బడికే ఇందిరా అధ్యక్షతన జిల్లా కేంద్రం లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లా లో మహిళా నాయకత్వం బలోపేతం అవుతోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని పేర్కొన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి స్టేట్ జనరల్ సెక్రెటరీ కావ్య శ్రీరెడ్డి, శ్రీలత రెడ్డి, స్టేట్ సెక్రటరీ వంగాల కళ్యాణి, మున్సిపల్ కౌన్సిలర్లు అండాలు, సుమలత, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మున్ని బేగం, జిల్లా సెక్రెటరీ పద్మ, టౌన్ అధ్యక్షురాలు ఇస్తారీ శ్రీలత మండల అధ్యక్షురాలు మాలతి భాగ్యలక్ష్మి, శోభ, మనమ్మ, వార్డు అధ్యక్షురాలు భాగ్య, నవనీత, నవ్య శ్రీ, కోమలత, లక్ష్మి, కళమ్మ, అరుణ, వీరమ్మ, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కేజీబీవీ హాస్టల్ ను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

# విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 08(ప్రభాత ఉదయం)**

విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు సూచించారు. జిల్లాలోని రఘునాథపల్లి మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో వంటశాలను సందర్శించి, భోజనం తయారీ విధానం, నాణ్యత, పరిశుభ్రత వంటి అంశాలను పర్యవేక్షించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని తనిఖీ చేసి మెనూ ప్రకారం అందిస్తున్నారా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరి హాజరు వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పది విద్యార్థులతో మాట్లాడి పరీక్షలకు ఎలా సన్నద్ధం అవుతున్నారు? అని ఆరా తీశారు. విద్యార్థులు సమయానికి తిని, సరిగా నిద్ర పోవాలని, క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ పర్యవేక్షణలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు శ్రీలత, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



# భవిష్యత్తుకు వారసత్వాన్ని అందించేది మహిళలే

### ప్రముఖ సైకాలజిస్ట్ రమా రావి

### బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాలలో కోలాహలంగా మహిళా దినోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి, మార్చి 7 (ప్రభాత ఉదయం)**

భవిష్యత్తుకు వారసుల అందించేది మగవాళ్ళు కాదని ఆడవాళ్లే విషయాన్ని అందరూ గుర్తించాల్సిన అవసరం ఉందని ప్రముఖ సైకాలజిస్ట్ రమ రావి అన్నారు. రంగారెడ్డి నగర్ లోని బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పితృ సౌమ్య వ్యవస్థలో మహిళ పాత్రను తక్కువ చేయడం జరిగింది కానీ వాస్తవం మాత్రం అందుకు విరుద్ధమన్నారు. పిల్లల పెంపకం నుంచి మొదలుకుంటే మన సంస్కృతి సాంప్రదాయాలను తరతరాలకు అందిస్తే గొప్ప అదృష్టం మహిళలకు దక్కిందని కొనియాడారు. నేటి యువత మన సంస్కృతి సాంప్రదాయాలు తెలియక యూట్యూబ్ లను సోషల్ మీడియాలను ఆశ్రయించడం ఆందోళనకరమన్నారు. తల్లి నుంచి నేర్చుకున్న పద్ధతులు విధానాలను మీ పిల్లలకు అందించాలని తల్లులకు సూచించారు. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ సెకండ్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ డాక్టర్ అవాంత్ రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి నుంచే పిల్లల్ని సన్మార్గంలో తీర్చిదిద్దే బాధ్యత తల్లులు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైనే ఉందని తెలిపారు. పిల్లలను అతి ప్రేమతో పెంచే వద్దని మంచి చెడు తెలిసే విధంగా పెంచాలని కోరారు. ఈ సందర్భంగా సుమారు 400 మంది మహిళలను బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాల యాజమాన్యం సన్మానించింది. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ వినోద్ జాదవ్, డైరెక్టర్ అస్మిత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, మార్చి 8 (ప్రభాత ఉదయం)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళా సోదరీమణుల మధ్య కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సోదరీమణులను శాలువాతో సత్కరించి వారికి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కుటుంబ భారాన్ని మోస్తూ, ఉద్యోగ బాధ్యతలను నెరవేస్తున్న మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జిల్లా గోపాల్, కర్క రవీందర్, ప్రసాద్ రెడ్డి, మల్లేష్, తుకారాం, రాజు, అరుణ్, కృష్ణ, రమేష్, నరేష్ మహిళా సోదరీమణులు ఉమావతి గౌడ్, అనితా శ్రీపాద్, మంగమ్మ, శ్యామల, జ్యోతి, సుజాత, హరిత, అరుణ, రమాదేవి, ఉమా, పద్మ , శోభ, లావణ్య, శిరీష, అనురాధ, లత, శాంత, సంధ్య డివిజన్ పరిధిలోని మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్

# సమాజంలో సగభాగమైన మహిళలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో ముందుకు నడవాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్

### తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 08(ప్రభాత ఉదయం)**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని కెమిస్ట్రీ భవన్లో అంతర్జాతీయ 116 వ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు తీగల సిద్ధిమల్లయ్య అధ్యక్షత వహించగా ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో ముందుకు నడవాలని మహిళా చైతన్యం వెల్లి విరచాలని మహిళలపై వివక్షత రూపుమాపాలని అందుకోసం సమాజంలోని అన్ని తరగతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీనియర్ సిటిజన్స్ యొక్క సమస్యలు వారికి రావాల్సిన సౌకర్యాలను భవిష్యత్తులో మున్సిపాలిటీ పరంగా కల్పించడం కోసం కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఇటీవల కాలంలో జనగామ మున్సిపాలిటీలో గెలిచిన కౌన్సిలర్లు మూడో వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి, ఏడవ వార్డు కౌన్సిలర్ కమర్ సాజిద్, 9వ వార్డు కౌన్సిలర్ గుణగంటి వెన్నెల రామకృష్ణ, 14 వ వార్డు కౌన్సిలర్ ఆండాలు, 19 వ వార్డు కౌన్సిలర్ దోర్నాల అనిత వెంకటేశ్వర్లు లను గౌరవంగా ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు కౌన్సిలర్ గోపగోని సుగుణాకర్, 25వ వార్డు కౌన్సిలర్ పాముకుంట్ల ప్రసాద్ కుమార్, అసోసియేషన్ కార్యదర్శి వెంకట మల్లారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అల్లాడి ప్రభాకర్, విజయకుమార్, ఎం మహేందర్ రెడ్డి, పకీర్ యాదగిరి రెడ్డి, ప్రసాదు, ఆరుట్ల శోభ, హేమలత, క్యాథరిన్, సుకేశుని, రాణి, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608